01ATP09F_01ATP09F.qxd 09-12-2024 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 10 డిశంబర్ 2024 పేజీలు : 04

# ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని మన టిడిపి యాప్ ద్వారా తిప్పికొట్టండి

- పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- టాపర్లను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాష్ట్ర పార్టీ నుంచి 14 మందికి ప్రశంసా పత్రాలు



ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

కూటమి ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మన టీడీపీ యాప్‌లో పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వారిలో 14 మందికి క్రియాశీలక సభ్యుల సేవలను ఆ పార్టీ గుర్తించింది. టిడిపి అధిష్టానం ప్రశంసా పత్రాలు పంపగా వారందర్నీ ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఈ ప్రశంసా పత్రాలను నాయకులకు అందజేశారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రతిపక్షాలపై పెట్టిన అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారని ఈ సందర్భంగా సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీకి, ప్రజలకు వారధిగా నిలిచే టీడీపీ యాప్‌ను వీరంతా వినియోగించి ప్రజలను సోషల్‌మీడియా పోస్టులతో చైతన్య వంతులని చేసి పార్టీని గెలిపించారన్నారు. అయితే ఇప్పటి వరకు మీరు చేసిన సేవల కంటే.. ఇక నుంచి చేయాల్సి ందే ఎక్కువ ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపైన జరుగుతున్న విష ప్రచారాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు, నిజాలని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి పార్టీలను విడగొట్టాలని నిత్యం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయని, వాటినిమనం తిప్పికొట్టాలన్నారు. టిడిపి యాప్‌ను ఉపయోగించి ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాల్ని, మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా యాప్ సభ్యుల రిజిస్ట్రేషన్లని పెంచడంలో చొరవ చూపాలన్నారు. రాష్ట్ర పార్టీ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఆలకుంట వెంకటనారాయణ, మంజు, కొమలపాటి శశాంక్, తక్కెళ్ల చంద్రబాబు, డి.వెంకటేష్, నీరుగంటి హేమాద్రి, రాఘవేంద్ర నాయుడు, గంతి శ్రీనివాసులు, బీరే విజయ, శీలం ఫణీంద్ర, వరిమడుగు మోహన్, ఉపేంద్రచౌదరి, సాకే గోపాల్, బత్తల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎల్‌సి కాలువకు గండి

- వృధాగా పోతున్న నీరు - ఆందోళనలో రైతన్నలు



హెచ్‌ఎల్‌సి కాలువకు గండిపడిన దృశ్యం

**పుట్లూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట గ్రామ సమీపంలోని 15వ కిలోమీటర్ వద్ద హెచ్‌ఎల్‌సి కాలువకు గండి పడడంతో నీరంతా వృధాగా పోతోంది. సుబ్బరాయసాగర్ నుండి పుట్లూరు, కోమటికుంట్ల, గురుచింతలపల్లి చెరువులు నింపడానికి ఈ నెల 3న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతుల మీదుగా నీటిని విడుదల చేయడం జరిగింది. కాగా నీటి సరఫరా సజావుగా జరుగుతుందని రైతులు సంతోషంగా వున్నసమయంలో కాలువకు ఒక్కసారిగా గండి పడడంతో రైతుల ఆవేదన వర్ణణాతీతం. గత రెండు నెలల నుండి ఎంతో కష్టపడి చెరువులకు నీరు నింపితే తాగునీటి కొరత వుండదనిభావిస్తే ఈదుర్ఘటన చోటు చేసుకోవడంతో వారిబాధలు చెప్పలేనివి. నీరుఅంతా వంకల పాలు కావడం చూసి కష్టపడిన దానికి ఫలితం లేకుండా పోయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రైతులు, హెచ్‌ఎల్‌సి అధికారులు శ్రీనివాసులు, నాగేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. తక్షణమే సుబ్బరాయసాగర్ గేట్లు దించివేశారు. రెండు రోజుల లోపు బ్రిడ్జి మరమ్మతులు చేయించి తిరిగి నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

# రైతు సమస్యలపై రోడ్డు ఎక్కనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

- ఈనెల 13న అనంతపురంలో ర్యాలీ
- యాక్టివ్ రోల్ లో అనంత వెంకట్రామిరెడ్డి
- కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం
- వైయస్ జగన్ పర్యటన లేనట్లే

**అనంతపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త బ్యూరో**

రైతు సమస్యలపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధ మవుతున్నారు.. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఎక్కడికి ఎక్కడ ర్యాలీ నిర్వహించి ఆయా జిల్లా కలెక్టర్లకు రైతు సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వ నున్నారు. అందులో భాగంగా వైసిపి సీనియర్ నేత అయినా అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షు లు అనంత వెంకట్రామిరెడ్డి తనదైన శైలిలో జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల వైసీపీ సమన్వయకర్తల సహకారంతో వైసిపి నాయకులను, కార్యకర్తలను, ముఖ్యంగా రైతులను ఎక్కువగా సమీకరించేందు కు ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగుసార్లు ఎంపీ గా, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసి సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న అనంత వెంకట్రామిరెడ్డి ప్రస్తుతం వైయస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్య క్షుల హోదాలో యాక్టివ్‌గా ఉన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను, ఆయా నియోజ కవర్గాల్లో ప్రజా ప్రతినిధుల తీరును ఎప్పటిక ప్పుడు ఎండ కడుతున్నారు. టిడిపి ప్రజా ప్రతినిధుల తీరు పలు అంశాల్లో ను ఎక్కడికక్క డ ప్రశ్నిస్తున్నాడు. మద్యం షాపుల నిర్వహణలో టిడిపి ఎమ్మెల్యేలు వ్యాపార వ్యాపారస్తులను బెదిరించి మద్యం షాపుల్లో పర్సె ంటేజ్ కావాలని అడిగిన తీరును అనంత తప్పు కొట్టారు. ఇదేవి ధంగా అక్రమంగా ఇసుక, మట్టి తదితర వాటి విషయంలో ఎమ్మెల్యేల జోక్యం ఎక్కువైందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీరిని కట్టడం చేయాలని గట్టిగా ప్రశ్నించారు.. అదే సమయంలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వాటి అమలు తీరుపై పలు సందర్భాల్లో వైసీపీ జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి గట్టిగానే ప్రశ్నిస్తూ ముందుకు వెళ్తున్నారు.. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన అనుభవంతో ప్రస్తుతం వైసీపీ తరఫున పోరాటాలకు సిద్ధమవుతున్నారు. అనంతపురం జిల్లాలోని తాడ పత్రి, గుంతకల్లు, సింగనమల, ఉరవకొండ, కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం, అనంతపురం అర్బన్ నియోజకవర్గా ల్లోని వైసీపీ నాయకులను, కార్యకర్తలను కలుపు కొని ముందుకెళ్లేందుకు ప్రయ త్నాలు చేస్తున్నా రు. ఇందుకు ఆయా నియోజకవర్గ నేతలు కూడా కలిసి వచ్చి అందరూ ఐక్యంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయి అని వైసిపి కార్యకర్తల ఆశిస్తున్నారు. ఎన్నికల తర్వాత జిల్లాలో అక్కడక్కడ కొందరు వైసీపీ నాయకులు స్తబ్దతగా ఉన్నారు. కొందరు ఇళ్ళకే పరిమితమ య్యారు.. ఎన్నికల దెబ్బ నుంచి కోలుకో లేని వారు కొందరు ఉన్నారు.. పార్టీలోనే ఉంటూ అసంతృప్తితో ఉన్నవారు కూడా ఉన్నారు.. ఏదేమైనా వైసిపి రాష్ట్ర అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 13వ తేదీన చేపడుతున్న నిరసన ప్రదర్శనలో నాయకులు ఎవరెవరు పాల్గొంటారు చూడాలి. 13వ తేదీన రైతు సమస్యలపై రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా అనంతపురంలో ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేస్తా రు. అక్కడినుంచి వైసిపి నాయకులు, కార్యక ర్తలతో కలిసి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్ మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని అక్కడ కలెక్టర్ కు రైతులనుకుంటున్న సమస్య లపై వినతి పత్రం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ శ్రేణులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 13వతేదీన అనంతపురంలో జరిగే నిరసన కార్యక్రమానికి హాజరు కావడం లేదని తెలియవచ్చింది. ఉద్యమాలకు పుట్టినిల్లయిన అనంతపురం జిల్లాలో జరిగే మొదటి నిరసన కార్యక్రమంలో వైఎస్ జగన్ పాల్గొంటారని పార్టీ ముఖ్యుల్లో రాష్ట్ర స్థాయిలో చర్చ జరిగిందని సోమవారం పర్యటనకు సంబంధించి అధికారికంగా ప్రకటిస్తారని పార్టీ ముఖ్యులు భావిస్తూ వచ్చారు. జిల్లా స్థాయిలో మాత్రం నాయకులు ఈ ప్రచారంలో నిజం లేదని చెబుతూ వచ్చారు. జనవరి మూడో వారంలో అనంతపురం కు వచ్చే అవకాశం ఉందని , ఆ సమయంలో రెండు రోజులు పాటు ఇక్కడే ఉండి కార్యకర్తలు , నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అవుతాడని వైసిపి వర్గాలు చెబుతున్నాయి..



అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి

# సాయుధ దళాల పతాక నిధికి విరాళాన్ని అందించిన అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్లు

- మాజీ సైనికుల సంక్షేమం కోసం సాయుధ దళాల పతాక నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వండి
- అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్లు డాక్టర్ వినోద్‌కుమార్, టిఎస్ చేతన్



విరాళం నిధిని కలెక్టర్ వినోద్‌కుమార్‌కు అందచేస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మన దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు విధులు నిర్వహిస్తున్న సైనికులకు, మాజీ సైనికుల సంక్షేమం కోసం సాయుధ దళాల పతాక నిధికి అన్ని వర్గాల ప్రజలు ఉదారంగా విరాళాలు అందించి ఉమ్మడి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, మాజీ సైనికులకు మన పౌర సమాజం అండగా వుండాలని చేయూత ఇవ్వాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్‌లు ఇరు జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార దినోత్సవంలో ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్‌లోని రెవన్యూ భవన్, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్లను కలిసి బాక్స్ ల ద్వారా విరాళాలు సేకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సైనిక సంక్షేమ శాఖ రూపొందించిన సాయిధ దళాల పతాక స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్, కరపత్రాలను అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, దాతలకు సైనిక సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, సిబ్బంది, మాజీ సైనికులు పంపిణీ చేసి హుండీ బాక్స్ ల ద్వారా విరాళాన్ని సేకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సాయుధ దళాల పతాక దినోత్స వం ప్రాధాన్యత, సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ అంశాలపై జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప అధికారులకు వివరించి విరాళాల సేకరణకు వారి సహకాన్ని కోరారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల కలెక్టర్లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రజలు సాయుధ దళాలల్లో పనిచేస్తున్న సైనికులకు సంఘీభావాన్ని ప్రకటించి మాజీ సైనికుల పునరావాసం కార్యక్రమంలో అమరువీరులైన అమర జవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులను ఆదుకునే క్రమంలో ఉదారంగా ప్రజలు విరాళాలు అందించాలని కోరారు. మన దేశ సాయుధ దళాలు యుద్ధ సమయంలోను, శాంతి సమయంలోను దృఢ సంకల్పం, ఏకాగ్రతతో దేశ సేవ చేస్తున్నారని మాతృదేశం అసువులు బాసిన వీర సైనికులు, వారి కుటుంబసభ్యులపై దేశ ప్రజల బాధ్యతను ఈ పతాక దినోత్స వం గుర్తు చేస్తుందన్నారు. ఎంతో ధైర్యంతో మాతృభూమి కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు భారతదేశ ప్రజలు నివాళులు అర్పించే దినం సాయుధ దళాల దినోత్స వమన్నారు. దేశ సేవలో భాగంగా సైనిక దళాలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మాజీ సైనికులు, యుద్ధం సమయంలో మరణించిన వారి వారసుల సంక్షేమం కోసం జిల్లాలోని ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల నుండి హుండీ ద్వారా ప్రజల నుండి విరాళాలు సేకరించి స్టిక్కర్లను, కార్ ఫ్లాగ్స్ ఆయా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు పంపి వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని విరాళంగా స్వీకరించే కేంద్రీయ సైనిక్ బోర్డ్ రాజ్య సైనిక్ బోర్డులకు విరాళాలు పంపి వారి ద్వారా సైనిక సంక్షేమం కోసం విరాళాలను ఖర్చు చేస్తారన్నారు. విరాళాలను జిల్లా సైనిక సంక్షేమశాఖ ఎస్‌బిఐ ఖాతా నెంబర్ 62076956433, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0021438 ద్వారా కూడా అందించవచ్చని ఇన్‌కంట్యాక్స్ మినహాయింపు పొందవచ్చని జిల్లా కలెక్టర్లు తెలిపారు. ఇరు జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఒలు, జిల్లా అధికారులు హుండీ బాక్స్ ల ద్వారా విరాళాన్ని అందించగా ప్రత్యేకంగా జిల్లా సైనిక సంక్షేమఅధికారి పి.తిమ్మప్ప ఐదు వేల రూపాయల విరాళాన్ని, జిల్లా కో ఆపరేటివ్ అధికారి అరుణ 5 వేల రూపాయలను, ఐసిడిఎస్ పిడి డాక్టర్ బిఎన్ శ్రీదేవి 5 వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, ఇన్‌చార్జ్ డిఆర్ఒ తిప్పేనాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, సిబ్బంది బాబా ఫక్రుద్దీన్, అనిల్, మాజీ సైనికులు అమర్నాథ్‌లాల్, రామ్‌కుమార్, హుసేన్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పుట్టపర్తి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఒ విజయసారధిల నుండి యుపిఐ స్కాన్‌పే ద్వారా జిల్లా అధికారుల నుండి హుండీ బాక్స్ ద్వారా జిల్లా సైనిక సంక్షేమశాఖ సిబ్బంది గిరీష్, మాజీ సైనికులు, విరాళాన్ని సేకరించారు.

# ఆరు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ కనిపిస్తోంది

- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు
- సిసి రోడ్ల పరిశీలనలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత





రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ఆరు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్క్ అభివృద్ధి కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నా రు. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో 36.50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె పరిశీలి ంచారు. స్థానిక టిడిపి నాయకులు, అధికారులు, గ్రామస్తులతో కలిసి రోడ్లను పరిశీలించారు. గ్రామంలో రోడ్డు సమస్యను పరిష్కరించి నందుకు పరిటాల సునీతకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి అన్న ది కనిపిం చలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే గ్రామాలకు నిధులొచ్చాయన్నారు. ఇప్పటికే నియోజ కవర్గం లో సుమారు 30 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ శాఖల ద్వారా రోడ్లునిర్మిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్నినిధులు తీసుకొస్తామని స్పష్టం చేశారు.ప్రస్తుతం జరుగు తున్న పనులపై గ్రామాల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేదని, మీకు ఎక్కడైనా నాణ్యత లేదనిపిస్తే అక్కడే ప్రశ్నించవచ్చని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

- పిజిఆర్‌ఎస్‌లో 232 వినతులు - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి**

సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని, ఇందులో ఎలాంటి మినహాయింపులు లేవని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 232 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారధి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సి న అంశాలపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. హెచ్‌ఓడిలు మీ శాఖల వైపు డివిజనల్ స్థాయి మరియు మండల స్థాయి బృందాలను ఎస్ఎల్ఏ వ్యవధిలో అన్ని గ్రీవెన్స్ లను 0 ఉండాలన్నారు. గ్రీవెన్స్ కు హాజరుకాని ఫైల్‌ను సర్క్యులేట్ చేయాలని సిపిఓను ఆదేశించారు క్లోజ్డ్ గ్రీవెన్స్ లను ఆడిట్ చేయడానికి అన్ని హెచ్‌ఓడిలు, మీ డిపార్ట్‌మెంట్‌లోని ఫిర్యాదులను పర్యవేక్షించడానికి, ఆడిట్ చేయడానికి డివిజనల్ మరియు మండల స్థాయి పిజిఆర్‌ఎస్ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత హెచ్‌ఓడీలను ఆదేశించారు. వారి వారి డిపార్ట్‌మెంట్‌లో జిఎస్‌డబ్ల్యూఎస్ ఫంక్షనరీ బయోమెట్రిక్ హాజరును ధృవీకరించడానికి, పర్యవేక్షించడానికి అందరూ హెచ్‌ఓడిలు. బయోమెట్రిక్ హాజరుకు మినహాయింపులు లేవన్నారు. వారి వారి శాఖలలో బయోమెట్రిక్ హాజరు పురోగతిని వెంరుగువరుచుకోవాలని ఆదేశించారు. జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి, డిపిఓ, వ్యవసాయ అధికారుల సమన్వయంతో బయోమెట్రిక్ విధానంపై చర్చించుకోవాలని ఆదేశించారు ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారుడుకి మీ సమస్యను పరిష్కరించడం జరిగిందని ఫోను ద్వారా మెసేజ్ అందజేయాలన్నారు. మీ సమస్యను ఫలానా రూల్స్ ప్రకారం తిరస్కరించడం జరిగింది అని కూడా తెలపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, , ఎపిఎంఐపి పిడి సుదర్శన్, ల్యాండ్ సర్వే ఎడి విజయశాంతి భాయ్ , ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జునప్ప, డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, ఐసిడిఎస్ అధికారి, వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్, డిసిహెచ్‌ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ క్రిష్టప్ప, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వర్థ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ఈపిఆర్ మురళి మోహన్, క్రీడా సాధికార సంస్థ అధికారి ఉదయ భాస్కర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్అండ్‌బి ఎస్ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఏపీ మార్క్‌ఫెడ్ అధికారి గీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలపై, రైల్వే మినిస్టర్ ఆఫ్ స్టేట్ వి. సోమన్నని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ తన పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అనేక రైల్వే సమస్యలనున సంబంధిత మంత్రి వీరన్న సోమన్నను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి విన్న వించి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజే స్తూ.. అనంతపురం, రాయదుర్గం, గుత్తి, హిందూపురం పట్టణాలకు సంబ ంధించి రైల్వే సమస్యలను తెలియజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పంది ంచి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

**అనంతపురంలో..** రాజధాని ఎక్స్‌ప్రెస్, యశ్వంతపూర్ - బీదర్ ఎక్స్‌ప్రెస్, యశ్వంతపూర్-లాతూర్ ఎక్స్‌ప్రెస్‌లను అనంతపురంలో నిలపాలి, టాటానగర్- యశ వంతపూర్ ఎక్స్‌ప్రెస్, మైసూర్- వారణాసి ఎక్స్‌ప్రెస్, య శ్వంతపూర్-జైపూర్, తిరుపతి-దోడహల్లి ఎక్స్‌ప్రెస్‌లను రాయదుర్గంలో నిలపాలి, సంపత్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్, కంగు ఎక్స్‌ప్రెస్, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రాయల్ చెరువులో నిల పాలి, వందేభారత్, రాజధాని ఎక్స్‌ప్రెస్ హిందూపురంలో నిలపాలని తదితర సమస్యలను ఆయన వివరించారు.

## లక్ష రూపాయలకు పైగా అవినీతికి పాల్పడితే జైలు శిక్ష తప్పదు - ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ

### - ఉపాధి హామీ పనులలో అవినీతికి ఏమాత్రం ఉపేక్షించబోం

మడకశిర టౌన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త ,

గత వైకాపా ప్రభుత్వంలో మాదిరిగా మన తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా లక్ష రూపాయలకు పైగా అవినీతికి పాల్పడితే మీకు జైలు శిక్ష తప్పదని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఘాటుగా హెచ్చరించారు, సోమవారం పట్టణంలోని డ్వామ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వంలో మాదిరి మాజీ ఎమ్మెల్యే మాదిరిగా నేను కానీ మా నాయకులు,కార్యకర్తలు కానీ ఎక్కడ అవినీతికి పాల్పడనని మీరు సైతం అదేవిధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు . ఇప్పటికే పలువురు ఉపాధి హామీ సిబ్బంది కర్ణాటక ప్రాంతాలకు వలస వెళ్లిన వారి జాబ్ కార్డుల దా రా వారు పనులు చేయకపోయినా డబ్బులు డ్రా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని మీ పద్ధతులను మార్చు కోకపోతే పైన కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెచ్చిన జీవో నెంబర్ 52 ప్రకారం లక్ష రూపాయలకు పైగా ఏ అధికారైన అవినీతికి పాల్పడితే ఆ అధికారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు . ఇప్పటికే పలువురు క్షేత్రసాయిలో అవినీతికి పాల్పడుతున్నా రని కొన్ని లెక్కలు సైతం చెప్పారు . ఇలాంటివి పునరావృతం అయితే చర్యలు ఊహ కందని విధంగా ఉంటాయని ఘాటుగా హెచ్చరించారు. గుడిబండ మండలంలో ఎక్కువగా అవినీతి జరుగుతుందని ఏపీఓ పై మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పనులు చేసిన వారికి సైతం బిల్లులు పెట్టారని తమ దృష్టికి వచ్చిం దని ఇలాంటి వాటికి పాల్పడితే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

వచ్చే సమీక్ష సమావేశానికి నియోజకవర్గ వ్యాప్త ంగా ఉపాధి హామీ పనులకు సం బంధించి ఏ ఏ పనులు చేశారు . ఎంత నిధులు ఖర్చు అయ్యాయి అన్న నివేదికలు సమగ్రంగా తీసుకొని సమీక్ష సమావేశానికి హాజరు కావాలన్నారు . ఏమాత్రం నిర్లక్ష్యం వహి ంచిన ఉపేక్షించేది లేదన్నారు . ఎన్డీఏ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని అందరూ అవినితికి ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో పనిచే యాలని పేదలకు న్యాయం జరిగే విధం గా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి . మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ . జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజు నాథ్ ఖి ఎపిడి లక్ష్మీనా రాయణ . ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదు కోసం పెద్ద ఎత్తున ఆర్థిక సాయం

### - లక్ష రూపాయలు అందించిన మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి - 50 వేల రూపాయలు అందించిన 9వ డివిజన్ సాకే రామాంజినేయులు - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు విరాళాలు అందించిన నాయకులు - సభ్యత్వాల నమోదును పెంచాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





సభ్యత్వాల నమోదు చేయిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కోసం పెద్దఎత్తున విరాళాలు అందుతున్నాయి. పేద కార్యకర్తల మీద భారం పడకూడదన్న కారణంతో పలువురు నాయకులు విరాళాలు అందిస్తున్నారు. తాజాగా మాజీ కార్పొరే టర్ బల్లా పల్లవి లక్ష రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యే దగ్గుపా టికి అందజేశారు. అలాగే తొమ్మిదవ డివిజన్‌కు చెందిన సాకే రా మాంజినేయులు 50 వేల రూపాయలు విరాళం ఇచ్చారు. అనం తపురం అర్బన్ కార్యాలయంలో నాయకులు ఈ విరాళం అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వారిని అభినం దిం చారు. పార్టీ సభ్యత్వాల నమో దులో నాయకులు మరింత చురుగ్గా పని చేయాలన్నారు. కాలనీలో ఎవరైనా పేదవారు ఉంటే వారికి సభ్యత్వాలు నమోదు చేయించే బాధ్యత కూడా తీసుకుంటే బాగుం టుంద న్నారు. కొన్ని డివిజన్లలో ఇంకా సభ్యత్వాలు నమోదు తక్కువగా ఉందని, వారంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పార్టీ అధిష్టానం ఎంతో నమ్మకంతో మనపై బాధ్యత ఉంచిందన్నారు. కాబట్టి ఎవరూ దీనిని నిర్లక్ష్యం చేయవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గంగా రామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత నాయకులు నెట్టెం బాలకృష్ణ, టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, కృష్ణమో హన్ నాయుడు, రాజప్ప, లక్ష్మీనారాయణరెడ్డి, కంఠాదేవి, సుధాకర్, విజయ్ కుమార్, సాకె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు వైద్యం అందించే విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదు

### ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం డిశంబర్ 9 ప్రభాతవార్త

ఆసుపత్రికి వచ్చేరోగులకు వైద్యం అందించే విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను తనిఖీచేశారు.ప్రతి నెల 9వ తేదిన ప్రదాన్‌మంత్రి సురక్షిత్ మాతృత్వ అబియాన్ పథకం కింద గర్భిణీ స్త్రీలకు అందించే భోజన పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేయడంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే స్వచ్ఛందంగా పసుపుల బ్రదర్స్ వారి సహకారంతో ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ప్రారంబించారు.గర్భవతులకు భోజనం వడించారు. అనం తరం ఆసుపత్రిలో కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరగా ఆసుపత్రిలో ఖాళీ స్థలాన్ని పరిశీలించి కమిటీ హాల్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్యసేవలు అందించే విషయంలో చాలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటుచేవారు. పేదలకు ఖరీదై యిన వైద్య సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో వారివెంట పసుపుల నారాయణరెడ్డి, పసు పుల హన ఎమంతురెడ్డి, ఎంపీపీ దాసరి సునీత,తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ సాల్మన్, వైద్యాదికారి స్వాతి లక్ష్మి, ఆసు పత్రి అబి. వృద్ది కమిటీ సభ్యులు మనేరి కొం డమ్మ, వైద్యసిబ్బంది సిహెచ్చ్ ఓ మోహన్ రావు, ల్యాబ్ టెక్నిష ీయన్ శ్రీని వాసులు,ధన, మాజి సర్పంచు ఎస్.నారాయణస్వామి, లక్ష్మినా రాయణ, కేశన్న,పొడరాళ్ళ రవీంద్ర, మాజి ఎంపీపీ కదిరెప్ప, ఓబులపతి, బుల్లే నారాయణస్వామి,గొట్లూరు నరేష్, అన్నేరి కిరణ్‌కుమార్, ముని, ఎర్రిస్వామి, మునేంద్ర, తోపాటు టిడిపి,జనసేన నాయకులు తదితిరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

## బస్సు సర్వీసుల సంఖ్యను పెంచాలని ఆర్టీసి ఎండికి కాలవ వినతి

రాయదుర్గం, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

కర్ణాటక సరిహద్దులోని రాయదుర్గం నియోజకవర్గం నుంచి ఆర్టీసి సర్వీసుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆర్టీసి ఎండి, రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం విజయవాడ నగరంలోని డీజీపీ క్యాంపు కారా ్యలయంలో తిరుమల రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా కర్ణాటక-ఆంధ్ర అంతరాష్ట్ర సర్వీసుల విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య కుదరాల్సిన ఒప్పందంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీన్ని సత్వరం పూర్తి చేయాలని కోరారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం పూర్తయితే చాలా బస్సు సర్వీసులు కర్ణాటక, ఆంధ్రాల మధ్య తిరిగి ప్రారంభయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆర్టీసి ఎండికి వివరించారు. రాయదుర్గం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున ఇక్కడి నుండి ఎక్కువ మంది ప్రయాణికులు పక్క రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారన్నారు. అయితే గతంలో ఉన్న పలు సర్వీసులను ఇటీవల కాలంలో రద్దు చేసిన కారణంగా చాలా మంది ప్రయాణికులు పక్క రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారన్నారు. అయితే గతంలో ఉన్న పలు సర్వీసులను ఇటీవల కాలం లలో రద్దు చేసిన కారణంగా చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాలకు లోనవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రద్దుచేసిన సర్వీసులను తిరిగి పునరుద్దరించాల్సిన అవసరం ఉందన్నారు. రాయదుర్గం డిపో నుంచి గతంలో నడిపిన రెండు కర్నూలు సర్వీసులు నెం. బిఎల్‌కె3, బిఎల్‌కె 4లను పునరుద్దరించాలని తెలిపారు. రాయదుర్గం నుంచి ప్రసిద్ది పుణ్యక్షేత్రాలైన ధర్మస్థలం, మంత్రాలయం, కూడ్లిగి సర్వీసులను ప్రారంబించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బెంగళూరు నగరంలో చాలా మంది ఈ ప్రాంత వాసులు వివిధ వృత్తి, ఉద్యో గాలలో రోజు రాయదుర్గం నుంచి బెంగళూ రుకు ఎక్కు వ సర్వీసులు నడపడం ద్వారా సదరు ప్రయాణికులకు ఎంతో మేలు కలుగు తుందని, అలాగే ఆర్టీసికి ఆదా యం కూడా పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాయదుర్గం డిపో నుంచి ప్రస్తుతం నడుపుతున్న బస్సు సర్వీ సులను ఏఒక్కటి రద్దు చేయకు ండా మరిన్ని అదనపు సర్వీసుల ను ప్రారం భిస్తే ఎంతో అనుకూలత ఏర్పడుతుందన్నారు. కాబట్టి సదరు విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకొని రాయదుర్గం డిపో అభివృద్ధికి తగిన ఆదేశాలు ఇవ్వా లన్నారు. రాష్ట్రంలోని నెల్లూరు, నంద్యాల, ఒంగోలు పట్టణా లకు ప్రతి రోజు సాయంత్రం వేళల్లో బస్సు సర్వీసులు నడపాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాలకు నేటికి బస్సు సౌకర్యం లేక ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా రన్నారు. వారి కోసం ప్రతి గ్రామానికి బస్సు సర్వీసు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం బస్టాండ్ నిర్మాణం జరిగి చాలా కాలమైనందు వల్ల పై కప్పు ఉడిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్టాండ్ నిర్మాణం లేదా పూర్తి స్థాయిలో మరమ్మత్తు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.



ఆర్టీసి ఎండికి వినతిపత్రం అంది స్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

## హెచ్ఎల్సీ కెనాల్ లో మహాలక్ష్మి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు స్థానిక హెచ్ఎల్సీ కెనాల్ వద్దనున్న కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ముఖ్యులు ప్రత్యేకంగా ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు తర్వాత ఎమ్మెల్యే దంపతులను ఆలయ కమిటీ వారు సత్కరించారు.



అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు స్థానిక హెచ్ఎల్సీ కెనాల్ వద్దనున్న కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయాన్ని దర్శించుకున్న దృశ్యం

## న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు మద్దతుగా హాజరైన డిసిసి జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 9, (ప్రభాతవార్త బ్యూరో)

జిల్లా కేంద్రంలోని కోర్ట్ రోడ్ లో జిల్లా కోర్టు ఎదురుగా అనంతపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఎన్డీ.పీ.ఎస్ చట్టం కింద నేరాలను విచారించుటకు ఐదు ప్రత్యేక న్యాయ స్థానం లను ఏర్పాటు చేసేందుకు జారీచేసిన జీవో ఎం ఎస్ 145 హోమ్ (లీగల్ 1) డిపార్ట్మెంట్ తేదీ.28.11. 2024 ఉత్తర్వులకు వ్యతిరేకంగా వారం రోజుల నుండి కోర్టు బయట అనంతపురం న్యాయవా దుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం జరిగిన రిలే నిరాహార దీక్షలో అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున డిసిసి జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి పాల్గొని న్యాయవాదుల నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. సంఘీభావం తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాటా ్లడుతూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధిని మరిచి అనంతపు్రరం నుండి ఫాస్టెస్ట్ కోర్టును తిరుపతికి తరలించడంపై యన్.డి.ఏ.రాష్ట్ర ప్రభుత్వ తీరు ను తప్పు పట్టారు.. విభజన హామీలు మరచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునేంత వరకు న్యాయవాదులు చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్షకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని ఆయన తెలిపా రు.ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం. యం.డి.ఇమామ్, మసాలా రవి, నాయకులు హాజీ బషీర్ అహ్మద్, ప్రసాద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరసింహామూర్తి, వడ్డే శీన, పొలక్కా తదితరులు పాల్గొన్నారు.





రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న న్యాయవాదులు

## మీ శ్రమ వృధా కానివ్వను

### - ముమ్మాటికీ మూడు చెరువులు నింపి తీరుతాం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



హెచ్ఎల్సి కాలువకు గండిపడిన దృశ్యం



గండి పడిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



. రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పుట్లూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మీరు పడ్డ కష్టం, శ్రమ వృధా కానివ్వనని ముమ్మాటికి మూడు చెరువులని నింపి తీరుతామని శింగనమల ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ రైతు లకు హామి ఇచ్చారు. మండల ంలోని చింతకుంట గ్రామ సమీపంలో హెచ్ఎల్సి కాలు వకు గండి పడిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే హుటావుటిన గండిపడిన ప్రదేశానికి చేరుకుని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. మనకు రావాల్సిన నీటి వాటా తప్పక తెస్తామన్నారు. మీ కష్టం వృధా కానివ్వనని హామీ ఇచ్చారు. గండి పడిన వెంటనే అధికారులు నీటి ప్రవాహాన్ని తగ్గించారని, నీటి ప్రవా హం తగ్గిన వెంటనే మరమ్మతులు చేయిం చి తిరిగి నీటిని విడుదల చేసేం దుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, తహశీల్దార్ శేషారెడ్డి, హెచ్ఎల్సి అధికారులు శ్రీని వాసులు, నాగేశ్వర్‌రెడ్డి, తెలు గుదేశం పార్టీ నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, చెన్నా రెడ్డి, సత్యంరెడ్డి, బ్రహ్మయ్య, సర్పంచు శివరామయ్య, పుటూ ్లరు. కోమట ికుంట్ల, చింతకుంట, కందికాపుల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కూటమి వైఫల్యాలపై వైసిపి పోరుబాట

### - రైతు, విద్యుత్, విద్యార్థుల సమస్యలపై జిల్లాల్లో ఆందోళనకు పిలుపు - శ్రేణులను సమాయత్తం చేసే దిశగా నేతల యత్నాలు - జనవరి 3వ వారంలో జిల్లాల పర్యటనకు రానున్న వైఎస్.జగన్

అనంతపురం సిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఆరు నెలల వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాటకు శ్రీకారం చుట్టింది. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ లను ఆరు నెలల కూటమి పాలనలో అమలు చేయకపోవడం ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం ప్రజలపై భారం మోపుతుండటం వంటి అంశాలపై ఆందోళనలకు వైఎస్ఆర్‌సిపి సమాయత్వం అవుతోంది. అందులో భాగంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ఈ నెల 13న రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అనంతపురం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుంచి క లెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించే కార్యక్ర మా న్ని విజయవంతం చేసే దిశగా జిల్లా పార్టీ నేతలు దృష్టి సారించారు. అన్ని ప్రాంతాల నుంచి రైతులను సమీకరించి కార ్యక్రమాన్ని పెద్ద ఎత్తున జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నేతలు భాగస్వామ్యం చేస్తూ ఇప్పటికే కార్యక్రమం విజయవంతం కోసం కార్యచరణ చేపడుతున్నారు. అదే విధంగా విద్యుత్ చార్జీల పెంపుపై ఈ నెల 27న విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి పెరిగిన విద్యుత్ చార్జీలను ఆందోళన కార్యక్రమాలను చేపట్ట నున్నా రు. అదే విధంగా విద్యా రంగ సమస్యలపై ఫీజు రీయెంబర్స్‌మెంట్, అమ్మ ఒడి కార్యక్రమాలను అమలు చేసి విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ జనవరి 3న ఆందోళన కార్యక్రమాలను చేపట్టే దిశగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో విజయవంతం చేసేందుకు శ్రేణులను సమాయత్తం చేసే దిశగా జిల్లా నేతలు ప్రయత్నాలు చేపడుతున్నారు. ఈ మూడు కార్యక్రమాలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి పార్టీ శ్రేణు ల ను ఉత్తేజితం చేసేందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయా కార్యక్రమాలను పూర్తి స్థాయిలో జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కార్యాలయం నుంచి వాటిని పర్యవేక్షించనున్నట్లు తెలుస్తోంది. ప్రత్యక్షంగా పార్టీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాల్లో నేరుగా భాగస్వామ్యం కారని, పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. జనవరి 3వ వారం లో జిల్లాల పర్యటనకు వైసిపి అధినేత ఐవెస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీ కారం చుట్టి అన్ని జిల్లాల్లో వారం రోజుల్లో రెండు రోజులపాటు పార్టీ శ్రేణులతో మమేకం అవుతారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఎన్నికల్లో పరాజయం తర్వాత నిస్తేజంగా ఉ న్న పార్టీ శ్రేణులను ఉత్తేజితం చేయడం రానున్న ఎన్నికలకు పార్టీని బలోపేతం చేసే దిశగా దశల వారీగా పార్టీ కార్యచరణ చేపడు తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా స్తబ్దతగా ఉన్న పార్టీ శ్రేణులకు వరుసగా నిర్వహించనున్న కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులను భాగస్వామ ్యం చేసి పార్టీకి పూర్వ వైభవంగా తీసుకొచ్చే దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.



## పిజిఆర్ఎస్ అర్జీలపై నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతతో పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఇన్‌చార్జ్ డిఆర్ఓ తిప్పేనాయక్, డిప్యూటి కలెక్టర్లు ఆనంద్, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రజల నుండి 485 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలపై నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యతగా వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో పాస్‌బుక్ సర్వీసెస్‌లో ఆత్మకూరు వెనుకబడి వుందని దానిని వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. నియోజకవర్గం, జిల్లాస్థాయిలో వున్నటువంటి అధికారులు మీ కార్యాలయాలకు వచ్చే వ్యక్తులకు, ప్రజాప్రతినిధులను గౌరవించే విధంగా నడుచుకోవాలన్నారు. అలాగే భోజన విరామ సమయం మధ్యాహ్నం 1 నుండి 1.30గంటల వరకు వుండాలని, ఈ విధంగా కార్యాలయం ముందు విజిటింగ్ అవర్స్, భోజన విరామ సయయం బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పీపుల్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని మన ముఖ్యమంత్రి చెబుతున్నారని ఆయన కూడా ఈ విధంగా పాటిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం ద్వారా పంటకోత అనంతర యాజమాన్య పద్దతులు కింద ఉద్యానశాఖలో అమలు చేస్తున్న వివిధ పథకాలు, రాయితీల వివరాఉ శీతల గిడ్డంగులు, సోలార్ కోల్డ్‌రూమ్, గ్రామీణ ప్రాథమిక మార్కెట్, కలెక్షన్ సెంటర్, సంబంధించిన అంచనాన వ్యయం, రాయితీ, అర్హతలు, తదితర వివరాలతో కూడిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్, జెడ్‌పి సిఇఓ వెంకటసుబ్బయ్య, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, ఎల్‌డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ జెడి ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీంబాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన మంత్రి సవితమ్మ

### కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి భర్త వెంకటేశ్వరరావు ఘనంగా స్వాగతం పలికిన అయ్యప్ప స్వాములు

రొద్దం డిసెంబర్ 9 ప్రభాత వార్త

మండల వ్యాప్తంగా మారదరించిన అయ్యప్ప స్వాములకు మంత్రి సవిత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి భర్త వెంకటేశ్వరరావు హాజరవుగా అయ్యప్ప స్వాములు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా రోద్ద కాంబ దేవాలయంలో పెద్ద ఎత్తున భజన కార్యక్రమం అనంతరం పూజా కార్యక్ర మంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్ర మంలో దేశం నాయకులు మాధవ నాయుడు శ్రీనాథ్ త్రివేంద్ర హరీష్ పవన్ మంజునాథ్ తిరుపాల్ సిద్ధన్న ప్రసాద్ దేవరాజ్ సురేష్ మండల వ్యాప్తంగా దాదాపు 300 మంది అయ్యప్పస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన దృశ్యం